క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే చినబాబు నివాళులు



మాజీ ఎమ్మెల్యే చినబాబు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పెనుగొండ: మాజీ శాసన సభ్యుడు కూనపరెడ్డి వీర రాఘవేంద్రరావు(చినబాబు)కు వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం మూడవ వర్ధంతి సందర్భంగా పెనుగొండ రాజీవ్ సెంటర్‌లో చినబాబు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను, వైఎస్సార్ సీపీ కార్యదర్శి కాకిలేటి బాపిరాజు, పార్టీ నాయకులు పోడూరి రామయ్య, చినబాబు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులకు అభినందనలు



బి.జయప్రకాష్



దొంగ మురళీకృష్ణ



కర్రి ఏసుబాబు

నరసాపురం: వైఎస్సార్ సీపీ పట్టణ, మండల, మొగల్తూరు మండలాల అధ్యక్షులుగా బూసరపు జయప్రకాష్(జయ), దొంగ మురళీకృష్ణ, కర్రి ఏసుబాబులను తిరిగి నియమించారు. ఈ మేరకు శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. కొత్త అధ్యక్షులుగా తిరిగి నియమితులైన వారిని ప్రభుత్వం చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అభినందించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్తగా పదవులు చేపట్టిన నాయకులు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని సూచించారు.

వైఎన్ కళాశాలలో వైద్య పరీక్షలు



వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం: రోటరీ క్లబ్ నరసాపురం శాఖ ఆధ్వర్యంలో శనివారం వైఎన్ కళాశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 300 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తరచూ బీపీ, సుగర్ పరీక్షలు చేయించుకుంటూ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు బొమ్మిడి సూర్యకుమారి, తెనాకుల విజయ్‌కుమార్, ఘంటశాల బ్రహ్మాజీ పాల్గొన్నారు.

న్యాయవాదులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షల్లో పాల్గొన్న జడ్జి వరలక్ష్మి, న్యాయవాదులు

పాలకొల్లు సెంట్రల్: న్యాయశాఖ సిబ్బంది, న్యాయవాదులకు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ఈ వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. ప్రతీ నెలా రెండు సార్లు ఈ వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వరలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తలుపుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కత్తితో దాడి

పోడూరు: కత్తితో వ్యక్తిని గాయపర్చిన ఘటన మట్టపర్రు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఏఎస్సై కె.నాగేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మట్టపర్రు గ్రామానికి చెందిన కేతా ఆంజనేయులు కోడిమాంసం వ్యాపారం చేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం వినాయక చవితి వేడుకల్లో భాగంగా గ్రామంలో అన్నసమారాధన జరిగింది. ఆ సమయంలో అతని దుకాణం వద్ద కేతా శ్రీనివాస్ కేకలు వేయడంతో ఆంజనేయులు గొడవ ఎందుకు చేస్తున్నావని ప్రశ్నించడంతో పాతకక్షలు దృష్టిలో ఉంచుకుని శ్రీనివాస్ తన సోదరుడు నాగరాజుతో కలిసి ఆంజనేయులుపై కత్తితో దాడి చేశాడు. ఆంజనేయులు మెడపై కత్తితో గాయపర్చడంతో పాటు చాతీపై రాయితో దాడి చేశారు. ఈ ఘటనపై బాధితుడు ఆంజనేయులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సువర్ణాధ్యాయం

ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి

నరసాపురం: పేదల ఆరోగ్య సంరక్షణ విషయంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలు మరో సువర్ణాధ్యాయమని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం పట్టణంలోని లెనిన్ హైస్కూల్ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముదునూరి మాట్లాడుతూ పేదవాడు అనారోగ్యం కారణంగా అప్పులు పాలు కాకూడదనే ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని అమల్లోకి తెచ్చారన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేశారన్నారు. ఆరోగ్యశ్రీలో 3,200 రకాల జబ్బులకు వైద్యం చేసే విధంగా పథకాన్ని బలోపేత చేశారన్నారు. పేదవారు ఎలాంటి పరిస్థితుల్లోను అనారోగ్యం భారిన పడకూడదనే ఉద్దేశంతో ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, వలంటీర్లు, రదసారదులు, ఆరోగ్యశాఖ సిబ్బంది ఇటింటికీ వెళ్లి బీపీ, షుగర్ తదతర 7 రకాల పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు శిబిరాల్లో పరీక్షలు చేస్తారని చెప్పారు. ఆరోగ్య సమస్యలు ఉంటే ఉచితంగా మందులు అందిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కామన నాగిని, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, కౌన్సిలర్లు కేసరి గంగరాజు, కావలి నాని, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, మత్స్యకార సొసైటీ సంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, గోరు పత్తిబాబు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: రాష్ట్ర చరిత్రలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నూతన అధ్యాయమని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లను నరసాపురం మండలం చిట్టవరం, మొగల్తూరు మండలం రామన్నపాలెం1 సచివాలయంలోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపాలెం 1 సచివాలయ పరిధిలో 1260 కుటుంబాలుండగా 820 మందికి కూపన్లు అందించామని ఐదుగురు డాక్టర్లు, 30 మంది సిబ్బందితో పరీక్షలు నిర్వహించి 100 రకాల మందులు అందజేస్తామని ప్రవివరించారు. ఈ శిబిరంలో సుమారు 96 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 46 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు తాడి లక్ష్మణరావు, బందెల ఏలిషా, ఎంపీటీసీ సభ్యులు నక్కా లక్ష్మీనారాయణ, అయితం ధనలక్ష్మి, ఆకన దుర్గ దొరబాబు, ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, డీఆర్‌వో కృష్ణవేణి, వైస్ ఎంపీపీ కై లా సుబ్బారావు, నాయకులు ఆంద్రాజు చల్లారావు, దొంగ మురళీకృష్ణ, అనంత సుబ్రమణ్యం, కట్టా మూర్తి, అడ్డాల సాంబమూర్తి, కట్టా మస్తాన్, కొల్లాబత్తుల సత్యానందం, వేగి బాబి, తన్నీడి గిరి పాల్గొన్నారు.



మొగల్తూరు: రామన్నపాలెంలో రోగుల వివరాలను డాక్టర్‌ను అడిగి తెలుసుకుంటున్న చీఫ్ విప్ ప్రసాదరాజు



నరసాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరైన ఏఎన్ఎంలు, వలంటీర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది



పెనుగొండ: ఇలపర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని రుడా చైర్మన్ షర్మిలారెడ్డితో కలిసి ప్రారంభిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పోడూరు: జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పేదల ఆరోగ్యానికి అండ

పెనుగొండ: పేదల ప్రాణం విలువ తెలిసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి ఆరోగ్యానికి అండగా నిలవడానికి దేశంలోనూ వినూత్నంగా జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం పెనుగొండ మండలం ఇలపర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకట రమణ(మిస్సీ), పెనుగొండ మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, సొసైటీ చైర్మన్ వేండ్ర వెంకటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, మండల కన్వీనరు బాబిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరావు, విద్య వసతుల కార్పొరేషన్ డైరెక్టరు కె.వేణు మాధవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు పాల్గొన్నారు.

ఆచంటలో భారీగా జగనన్న ఆరోగ్య సురక్ష

ఆచంటలో భారీ స్థాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు, రుడా చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావులు ప్రారంభించారు. శిభిరంలో వృద్ధులు, రోగులకు ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఉప సర్పంచ్ అడ్డాల పెద్దిరాజు, పట్టణ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, పార్టీ నాయకులు కుక్కల కిరణ్‌కుమార్, వేమన అప్పారావు, నెక్కంటి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

పోడూరు: పేదప్రజల ఆరోగ్య పరిరక్షణే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పోడూరు పీహెచ్‌సీలో శనివారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయనతో పాటు నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలరెడ్డి, జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళిసాగర్ వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ శిబిరంలో 542 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

పెనుమంత్రలో..

పెనుమంత్ర: రాష్ట్రంలో ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలన్నదే మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. నెగ్గిపూడి గ్రామంలో ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీసుభాషిణి చేతులు మీదుగా ఎమ్మెల్యే రంగనాథరాజు ప్రారంభించారు. గ్రామంలో 1069 మందికి టోకెన్‌లు అందజేయగా 235 మంది క్యాంపుకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి, పెనుగొండ ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ, ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి, విద్యామౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పెనుగొండ లక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు అల్లం భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: రాష్ట్రంలో తల్లి కడుపున పడిన బిడ్డ దగ్గర నుంచి పండు ముదుసలి వరకు వారి ఆరోగ్యానికి భద్రత కల్పించే బాధ్యత జగనన్న తీసుకున్నారని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలోని కొంతేరు గ్రామంలో తొలి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పార్టీ మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షురాలు జక్కంశెట్టి భాగ్యలక్ష్మి, పార్టీ గ్రామ నాయకులు పోలుకొండ ఏలియా భక్తసింగ్, కొయ్యే నాగేశ్వరరావు, పోలుకొండ వెంకటేశ్వరరావు, పిట్టా రాజేష్, తెన్నేటి అలగ్జాండర్, జోగి రాజేష్, లంక చిరంజవి, నిమ్మకాయల రామకృష్ణ, నిమ్మకాయల హిమబిందు, కేతా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పాలకొల్లు అర్బన్: పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాలను ఏర్పాటు చేసినట్లు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు మండలం ఆగర్రులో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇంటింటా సర్వే చేసిన రోగులు ఆగర్రు యూపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులతో పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. అడ్డాల ప్రతాప్‌కుమార్ పర్యవేక్షణలో డా. సత్యసౌజన్య, డా.గంగాభవాని, డా.సుధీర్‌లు పాల్గొని కంటి, దంత, ఎముకలు, చర్మవ్యాధులకు సంబంధించి సుమారు 550 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, సర్పంచ్ సాకా గంగారత్నం, వైస్ ఎంపీపీ పడవల సునీల్‌బాబు, కోఆప్షన్ మెంబర్ తండా ఇస్సాక్ రాజు, ఎం.మైఖేల్‌రాజు, కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, మేడిది చంద్రప్రసాద్, పార్శి వెంకటరత్నం పాల్గొన్నారు.

పాలకొల్లు పట్టణంలో....

పట్టణంలోని దాసరి నారాయణరావు మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాన్ని వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడాల గోపి సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా.మీసాల చంద్రశేఖర్, డా. జాన్‌లియో, డా.కల్యాణచక్రవర్తి, డా.రవికుమార్ పాల్గొని సుమారు 750 మంది రోగులను పరీక్షించి అవసమైన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. శిబిరంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులకు, రోగులకు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడాల గోపి వితరణతో భోజనాలు ఏర్పాటు చేసి ఆయనే స్వయంగా ఉద్యోగులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బీవీఆర్ శేషాద్రి, పార్టీ నాయకులు అడబాల వెంకటరమణ, రుంకాని దుర్గారావు, జోగాడ ఉమామహేశ్వరరావు, తలుపూరి భుజంగరావు, జోగి వెంకటేశ్వరరావు, కొండేటి రవి తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు అర్బన్: డీఎన్నార్ మహిళా డిగ్రీ కళాశాల వద్ద వైద్య సిబ్బందికి అన్నం వడ్డిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

గాంధీజీ ఆశయాలను ఆచరించాలి

నరసాపురం: గాంధీజీ ఆశయాలను ఆచరించడానికి ప్రతీ ఒక్కరూ ప్రయత్నం చేయాలని వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ సూచించారు. కళాశాలలో శనివారం గాంధీజీ 154వ జయంతి వేడుకను గాంధీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పట్టణంలో గాంధీజీ శాంతి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చినిమిల్లి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అన్నీ గాంధీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితమయ్యాయని అన్నారు. కళాశాలలో గాంధీ అధ్యయన కేంద్రం ద్వారా గాంధీ సర్టిఫికెట్ కోర్సులు అందించడం ద్వారా ఆయన సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏపీవీ అప్పారావు, గాంధీ అధ్యయన కేంద్రం డైరెక్టర్ పీవీ సుబ్బారావు, కళాశాల కోశాధికారి పోలిశెట్టి రఘురామారావు, హెచ్‌ఆర్డీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, డీన్ గంధం రామకృష్ణ పాల్గొన్నారు.



గాంధీజీ శాంతి యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీరంగనాథరాజు కృషితో రైతులకు అండ

పెనుగొండ: జీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో ములపర్రు సొసైటీ పరిధిలో రైతులకు అండగా నిలుస్తున్నామని ములపర్ర హిందూ ముస్లీం వ్యవసాయ సహకార సంఘ చైర్‌పర్సన్ యాండ్ర మంగా దేవిశ్రీనివాస్ అన్నారు. శనివారం సొసైటీ ఆవరణలో నిర్వహించిన మహాజన సభలో పాల్గొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం రైతులకు అమలు చేయని సంక్షేమాన్ని సీఎం జగన్ అందిస్తున్నారన్నారు. సొసైటీ పరిధిలో రైతులకు రూ.75లక్షల సీకేసీసీ రుణాలు, రూ.38లక్షలు ఎల్‌టీ రుణాలు అందించామన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కొల్లాటి అబ్బులు, యాండ్ర శ్రీను, యాండ్ర నాని, కేసరపల్లి గిరి, వెలిచేటి రామలింగయ్య, యాండ్ర నాగేశ్వరరావు, కట్టా శ్రవణానందం, కర్తాకుల సబ్రహ్మణ్యం, పుల్లెల్ల ప్రసాద్, ఊటాల పెద మారయ్య, కడలి భాస్కరరావు, కాండ్రేగుల కామేశ్వరరావు, నార్కెడమిల్లి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా వినాయకుని నిమజ్జనాలు

యలమంచిలి: వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను నవరాత్రులు పూర్తి కావడంతో శనివారం పెద్ద సంఖ్యలో నిమజ్జనం చేశారు. తీన్‌మార్ డప్పులు, డీజేలు, బాణసంచా కాల్పుల మధ్య యువకులు రంగులు చల్లుకుంటూ గ్రామ వీధుల్లో వినాయకుని విగ్రహాలను ఊరేగించారు. దొడ్డిపట్ల, లక్ష్మీపాలెం గ్రామాల్లోని వశిష్ఠ గోదావరి నదిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. మండలంలోని గ్రామాలతో పాటు పాలకొల్లు పరిసర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో విగ్రహాలను తీసుకువచ్చి గోదావరిలో నిమజ్జనం చేశారు. దీంతో రెండు గ్రామాల్లోని గోదావరి తీరం భక్తుల సందడితో కోలాహలంగా మారింది. అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జాజుల విజయ్ నాగ ప్రసాద్ పోలీస్ గస్తీ ఏర్పాటు చేశారు.



మేడపాడులో నిమజ్జనానికి వెళ్తున్న గణనాథుడు

గొందిమూలలో నా మట్టి- నా దేశం

నరసాపురం రూరల్: నా మట్టి-నా దేశం కార్యక్రమాన్ని శనివారం మండలంలోని వేములదీవి గ్రామంలోని గొందిమూల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో సేకరించిన మట్టిని జాతీయ నాయకుల చిత్ర పటాలు, భరతమాత వేషధారణతో ఉన్న విద్యార్థినితోపాటు విద్యార్థులు మేళతాళాలు వాయిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఉప్పుగంటి రాజశ్రీ, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు ఎద్దేవా చేశారు.. నేడు ఏం చేస్తున్నారు?

పెనుగొండ: కాపులకు అండగా నిలవాలంటూ వారి ఆకలి కేకలు ప్రభుత్వానికి తెలియాలని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం కంచాలతో చప్పుళ్లు చేస్తే, టీడీపీ నేతలు, వారి అధినేత చంద్రబాబు నాయుడు వెకిలిగా హేళన చేశారని నేడు చివరకూ అదే పద్ధతిని అనుసరించాలి వచ్చిందని ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ నాయకులు కంచాల శబ్దంపై తీవ్ర విమర్శలు చేశారు. నాడు ముద్రగడ కాపులకు అండగా చేస్తే, నేడు టీడీపీ నాయకులు చంద్రబాబు అవినీతిని ప్రజలకు మరింత తెలియ చెప్పడానికి కంచాలు, విజిల్స్‌తో శబ్దాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. శబ్దాలతో టీడీపీ నాయకులు చంద్రబాబు పతనాన్ని చెబుతున్నారన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల అందజేత

పాలకొల్లు అర్బన్: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి శ్రీమన్యం జగ్గమ్మ గారి సత్రం ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా విశిష్ట సేవలందిస్తున్నట్లు ఆ సత్రం చైర్మన్ నంబూరు శ్రీ గంగాపవన్‌కుమార్ అన్నారు. పట్టణంలోని బీఆర్‌ఎంవీ మునిసిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం నోటు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టీలు కడలి రామలక్ష్మి, పోకల వెంకటేశ్వరరావు, ఆకి శ్రీనివాసరావు, కెల్లా పెద్దిరాజు, ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సకాలంలో స్పందించిన పోలీసులు

నరసాపురం రూరల్: విధినిర్వహణలో ఉన్న పోలీసులు సకాలంలో స్పందించి సముద్ర అలల్లోకి వెళ్లి పోతున్న యువకుడిని కాపాడిన సంఘటన శనివారం పేరుపాలెం బీచ్‌లో చోటుచేసుకుంది. స్నేహితులతో కలసి చింతలపూడి మండలం అల్లిపల్లికి ఆరుగురు యుకులు పేరుపాలెం బీచ్‌కు వచ్చారు. వీరిలో కొవపర్తి జీవన్‌బాబు అనే 19 ఏళ్ల యువకుడు సముద్రంలో దిగి ముందుకు వెళ్లి పోవడంతో బీచ్‌లో గస్తీలో ఉన్న అవుట్ పోస్టు పోలీసులు తాళ్ల సహాయంతో యువకుడిని రక్షించినట్లు స్థానికులు తెలిపారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

పాలకొల్లు సెంట్రల్: జిల్లాలో తణుకు ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో జరుగుతున్న జిల్లా స్థాయి అండర్ 19 విభాగం చెస్ పోటీల్లో ఛాంబర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. బాలురు విభాగంలో వీఎస్ షణ్ముఖశర్మ, యు మనోజ్, బాలికల విభాగంలో సంగినీడి దీప్తి సురేఖలు ప్రతిభ కనభరచడంతో రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.ఓల్గా తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కేవీఆర్ నరసింహరావు, సెక్రటరీ కె. రామరాజు తదితరులు విజేతలను అభినందించారు.



విద్యార్థులతో ఉపాధ్యాయులు

108 సిబ్బందికి ప్రశంసలు

నరసాపురం రూరల్: పేరుపాలెం బీచ్‌కు వచ్చి తిరిగి వెళుతున్న ఏలూరుకు చెందిన ఆకాశపు బాలామణి అనే ఆరునెలల గర్భిణి కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో ప్రయాణిస్తుండగా నరసాపురం-పాలకొల్లు రోడ్డులో అబార్షన్ జరిగింది. విషయాన్ని స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో మొగల్తూరు అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన వచ్చారు. 108 టెక్నీషియన్ ఎం.తేజబాబు ప్రాథమిక చికిత్సను అందించిన అనంతరం మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించేందుకు పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఆటోలో ప్రయాణిస్తున్న గర్భిణికి ఒక్కసారిగానొప్పులు అధికంగా రావడంతో స్థానిక హెచ్‌పీ పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డుపై దింపారు. సకాలంలో 108 సిబ్బంది వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పింది. 108 సిబ్బంది సేవలను స్థానికులు ప్రశంసించారు.